

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి : కలెక్టర్ శశాంక

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20: జిల్లాలో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లా అటవీశాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. మానుకోట జిల్లాగా ఆవిర్భవించిన తర్వాత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ ఆస్తులు అవసరమని తెలిపారు. ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాల్స్, రహదారుల కోసం సర్వే చేపట్టి సరిహద్దులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ప్రభుత్వ స్థలాన్ని అటవీశాఖ అధికారులు ఫెన్సింగ్‌తో స్వాధీనంలోకి తీసుకోవాలని సూచించారు. హద్దులు చేపట్టి స్థలాలను ప్రభుత్వ అవసరాలకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, డీఎస్పీ సత్యనారాయణ, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకాన్ని దుర్వినియోగం చేసుకోవద్దు

తొర్రూరు, డిసెంబర్ 20 : మహాలక్ష్మి పథకాన్ని మహిళలు దుర్వినియోగం చేసుకోవద్దని సామాజిక సంస్కర్త డాక్టర్ నాగవాణి సూచించారు. ప్రభుత్వం మహిళలకు తోడ్పాటును అందించాలనే ఆలోచన గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత రవాణా సౌకర్యం పేద మహిళలు, విద్యార్థునులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కాగా, ఈ పథకాన్ని నీరు గారకుండా ప్రతిష్టాత్మకంగా అమలయ్యేలా ప్రతి మహిళా సమన్వయంగా సహకరించాలని విన్నవించారు.

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

కేసముద్రం, డిసెంబర్ 20 : మండల కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ కేసముద్రానికి చెందిన ఓలం శ్రీనివాస్, వేం రవీందర్‌రెడ్డి బుధవారం ఢిల్లీలో పీఈడీ బ్రిడ్జి అధికారి గోయెల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించినట్లు తెలిపారు. షిర్డి, పద్మావతి రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Wardhannapet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Vemula Sulochana W/o Srinivas Resident of H.No. 10-12/1, Palakurthy, Dhardepally Road, Palakurthy Village and Mandal of Janagaon Di. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

మున్సిపాలిటీ తొర్రూరు, మండలం, మండల పరిషత్తు తొర్రూరు, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల తొర్రూరు పట్టణములోని ఖాళీ స్థల సర్వే నెం. 49 మంజూరే ఖాళీ స్థల విస్తీర్ణం 72.67 చ.గ.ల సమము 60.76 చ.మీ.లు ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు. ఏ వార్డు, బ్లాకునకు సంబంధించినది కాదు. హద్దులు: తూర్పు: 21 ఫీట్ల వైడ్ ప్రపోజుడ రోడ్డు, పడమర: 20 ఫీట్ల వైడ్ ప్రపోజుడ రోడ్డు, ఉత్తరం: 20 ఫీట్ల వైడ్ ప్రపోజుడ రోడ్డు, దక్షిణం: శ్రీరాం రాజేశ్వర్ రావు గారి స్థలం.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

బస్సు డ్రైవర్‌కు రెండేళ్ల జైలు

దంతాలపల్లి, డిసెంబర్ 20: బస్సును అజాగ్రత్తగా నడిపి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి ఇద్దరి మృతికి కారణమైన డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తొర్రూర్ మేజిస్ట్రేట్ సరిత తీర్పునిచ్చారు. ఈమేరకు ఎస్సై రమేశ్ బాబు బుధవారం వివరాలు తెలిపారు. మండలంలోని పెద్దముప్పారం క్రాస్‌రోడ్డు వద్ద దంతాలపల్లి నుంచి మద్దిరాలకు బైక్‌పై వెళ్తున్నాడు. సూర్యపేట నుంచి తొర్రూరుకు వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి వీరిని ఢీకొనడంతో ఇద్దరు మృతిచెందారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు కోర్టు కు తరలించారు. దీంతో మేజిస్ట్రేట్ బస్సు డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధించారు.

కల్లాల నుంచి మిల్లులకు..

- నేరుగా తరలుతున్న ధాన్యం
- మార్కెట్‌కు తరచు సెలవులు
- వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు
- తరుగు, తూకాల్లో మోసాలు
- మార్కెట్ ఆదాయానికి గండి

కేసముద్రం మార్కెట్ వద్దకు ధాన్యంతో వచ్చిన వాహనాలు

కేసముద్రం, డిసెంబర్ 20: ధాన్యం కల్లాల నుంచి మార్కెట్‌కు కాకుండా నేరుగా మిల్లులకు తరలుతోంది. దీంతో రైతులు తరుగు, తూకాల్లో నష్టపోవడంతోపాటు మార్కెట్ ఆదాయానికి గండి పడుతోంది. జిల్లాలో పుష్కలమైన సాగునీరు, కోతలు లేని విద్యుత్ సరఫరా, వాతావరణం అనుకూలించడంతో వానాకాలం సీజన్‌లో సాగు చేసిన వరి పంట రైతులు ఆశించిన మేర దిగుబడి వస్తోంది. ఈ ఏడాది జిల్లాలో సుమారు 2లక్షల ఎకరాల్లో వరి సాగు అయ్యింది. ప్రస్తుతం వరి పంట కోస్తుండగా ధాన్యం చేతికి అందుతోంది. విక్రయించేందుకు రైతులు స్థానిక మార్కెట్‌కు తీసుకవస్తున్నారు. మార్కెట్‌కు పరిమితికి మించి ధాన్యం రావడంతో అధికారులు తరుచు మార్కెట్‌కు సెలవులు ప్రకటిస్తున్నారు. దీంతో రైతులు ధాన్యాన్ని కల్లాల వద్ద నిల్వ చేయలేక, వర్షాలు కురిస్తే నష్టపోతామని అమ్ముకుంటున్నారు. ధాన్యాన్ని వాహనాల్లో తీసుకువచ్చిన రైతులు మార్కెట్ గేట్లకు తాళం వేసి ఉండటం చూసి బయటి వ్యాపారులను సంప్రదిస్తున్నారు. వారు ధాన్యాన్ని తక్కువ ధరకే కొనుగోలు చేయడం తోపాటుగా వే బ్రిడ్జి కాంటా నిర్వహించి తరుగు పేరుతో ట్రాక్టర్‌కు 40 నుంచి 50కేజీల వరకు తగ్గిస్తున్నారు. మార్కెట్‌లో పలుకుతున్న ధాన్యం ధర కంటే బయట తక్కువ ధరకు కొనుగోళ్లు చేస్తున్నారు. ఈ క్రమంలో రైతులు ధర, తూకంలోనూ మోసపోతున్నారు.

రైతులు, మార్కెట్‌కు నష్టమే..

ధాన్యాన్ని మిల్లులకు కాకుండా నేరుగా మార్కెట్‌కు తరలిస్తే వ్యాపారులు రూ.వందకు ఒక్క రూపాయి చొప్పున పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ధాన్యం నేరుగా మిల్లులకు వెళ్లడంతో వ్యాపారులు మార్కెట్‌కు పన్ను చెల్లించాల్సిన అవసరం లేకుండా పోతోంది. దీంతో మార్కెట్ ఆదాయానికి గండి పడుతోంది. మార్కెట్‌లో విక్రయిస్తే తక్ పట్టీ ఆధారంగా వ్యాపారులు రైతులకు ధాన్యం డబ్బులను చెక్కు రూపంలో అందించడం వల్ల భద్రత ఉంటుంది. ధాన్యం మిల్లులకు తరలించి అమ్ముకోవడం వల్ల వ్యాపారులు వాయిదా పద్ధతిలో చెల్లిస్తున్నారు. వాయిదాలు పెట్టడంతో రైతు మోసపోయే ప్రమాదం ఉంటుంది. డబ్బులు కావాలని అడిగిన రైతులకు నూటికి రూ.రెండు చొప్పున కోత పెట్టి చెల్లిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

స్వామియే శరణమయ్యప్ప

- మానుకోటలో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ
- మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా పడిపూజ
- హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20: స్వామియే శరణమయ్యప్ప.. అంటూ మహబూబాబాద్ పట్టణం మార్మోగింది. మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బుధవారం పట్టణంలోని తన నివాసంలో అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ హాజరయ్యారు. మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. స్వాముల పాటలు, భజనలతో అందరూ భక్తి పారవశ్యంలో మునిగితేలారు. అనంతరం వారి నివాసంలో గురుస్వాములకు, కన్నె స్వాములకు శంకర్‌నాయక్ దంపతులు భిక్షను వడ్డించి వారితో కలిసి భిక్ష చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎమ్మెల్యే అరూరిని శాలువాతో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, గద్దె రవి, మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్లు, సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును సన్మానిస్తున్న శంకర్‌నాయక్, చిత్రంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌కు ఎర్రబెల్లి, అరూరి పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

కురవి, డిసెంబర్ 20: మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ సోదరుడు, మాజీ సర్పంచ్ గుగులోత్ కిషన్‌నాయక్ మంగళవారం గుండెపోటుతో పెద్దతండాలో మృతిచెందగా బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారి వెంట జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి, కురవి జడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, తొర్రూరు జడ్పీటీసీ శ్రీనివాస్, పెద్దతండా సర్పంచ్ వనజా శ్రీరామ్, శ్రీకాంత్, జగదీశ్ పాల్గొన్నారు. టీజేఎస్ రాష్ట్ర నాయకుడు డోలి సత్యనారాయణ, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రైతు సమన్వయ మండల అధ్యక్షుడు ప్రవీణ్, గోపా, మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్, మోహన్‌నాయక్ పరామర్శించారు.

ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందించాలి

జిల్లా వైద్యాధికారి అంబరీష

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20 : ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి అంబరీష అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాలపై జిల్లా కార్యాలయంలో అవగాహన కల్పించారు. దవాఖానలో వైద్యసేవలు, క్లినికల్ సర్వీస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్‌పై మరింత అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 15 హెల్త్ వెల్‌నెస్ సెంటర్స్ నేషనల్ క్వాలిటీ స్టాండర్డ్స్ కోసం ప్రపోజల్ పంపిన్టు తెలిపారు. హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందించాలన్నారు. డాక్టర్ విజయకుమార్, నాగేశ్వరరావు, ఎన్కోస్ మేనేజర్ శృతి, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంబరీష

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

నర్సింహులపేట, డిసెంబర్ 20: బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని 1098 చైల్డ్‌లైన్ జిల్లా కోర్డినేటర్ వెంకటేశ్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని తిరుపతమ్మ తల్లి దేవాలయంలో పాల్వంచకు చెందిన మైనర్‌తో మొగిలిచర్లకు చెందిన వ్యక్తితో వివాహం చేస్తున్నారనే సమాచారంతో స్థానిక పోలీసుల సహకారంతో వివాహాన్ని అడ్డుకున్నారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలతో ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలికను చైల్డ్‌హోంకు తరలించారు. మేజర్ అయ్యే వరకు వివాహం చేయొద్దని సూచించారు. 1098 చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ కల్యాణి, అనిల్, శ్రీలత, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు లలిత, శ్రావణి ఉన్నారు.

సిరాజుద్దీన్‌కు ఘన నివాళి

మరిపెడ, డిసెంబర్ 20: అనారోగ్యానికి గురై ఖమ్మంలో చికిత్సపొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందిన బీఆర్ఎస్ నాయకుడు ఎండీ సిరాజుద్దీన్‌కు పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఆయన బీఆర్ఎస్ నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, క్రియాశీలక రాజకీయాల్లో పాలుపంచుకున్నారు. ఆయన మృతితో మరిపెడలో విషాదం అలుముకుంది. సిరాజుద్దీన్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. ఖమ్మంలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. నాయకుడు సయ్యద్ లతీఫ్, మక్సూద్, ఖైరుణ్ హుస్సేన్, బయ్య ఉపేందర్, అమ్జద్, కృష్ణ, మాజీ ఎంపీటీసీ అంబరీష, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పది ఇసుక ట్రాక్టర్లు సీజ్

నర్సింహులపేట, డిసెంబర్ 20: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇసుక అక్రమంగా తరలిస్తున్న పది ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ వివేక్ తెలిపారు. మంగళవారం ఎస్సై గండ్రాతి సతీశ్, రెవెన్యూ ఆధ్వర్యంలో కౌసల్యదేవిపల్లి, కొమ్ములవంచ గ్రామాల్లో దాడులు చేసినట్లు పేర్కొన్నారు. పది ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. దాడుల్లో ఆర్ఐ సైదులు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, సిబ్బంది రమేశ్, రవి, విజయ్ ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

వేతనాలు చెల్లించాలి

కలెక్టర్‌కు వీఆర్ఏల వినతి

నర్సింహులపేట, డిసెంబర్ 20: తమకు వెంటనే వేతనాలు చెల్లించాలని కోరుతూ వీఆర్ఏలు బుధవారం కలెక్టర్ శశాంకకు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ తమను వీఆర్ఏ నుంచి జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్, చైన్‌మెన్‌గా ఇతర శాఖల్లో నియామకాలు చేశారని, ఇప్పటివరకు ఐదు నెలలు కావస్తున్నా వేతనాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దీంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందించిన వారిలో వీఆర్ఏ చైతన్య, ఉప్పలయ్య, శేఖర్, లలిత, వెంకన్న, స్వరూప ఉన్నారు.

ఎస్సారెస్పీ కాల్వకు గండి

అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం

ఎస్సారెస్పీ కాలువ గండి

ఇనుగుర్తి, డిసెంబర్ 20: మండలంలోని మీత్యతండా గ్రామపంచాయతీ పరిధి మర్రికుంట తండా సమీపంలో ఎస్సారెస్పీ కాలువకు భారీ గండి పడింది. రెండు నెలలు గడుస్తున్నా అధికారులు పూడ్చకుండా నిర్లక్ష్యం వహించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళా రైతు, పీఏసీఎస్ డైరెక్టర్ గుగులోత్ అనూష మాట్లాడుతూ తాము యాసంగి సాగుకు పొలాల దుక్కులను సిద్ధం చేసుకుంటున్నందున వెంటనే కాల్వ గండి పూడ్చి, నీళ్లు విడుదల చేయాలని కోరారు. ఈ విషయంలో కలెక్టర్ చొరవ తీసుకోవాలని రైతులు గుగులోత్ శ్రీను, రవి, ధన్‌సింగ్, బానోత్ కిషన్ కోరారు.

ఎస్సెస్సీ పరీక్ష సెంటర్లలో సౌకర్యాల పరిశీలన

కురవి, డిసెంబర్ 20: పదో తరగతి పరీక్ష సెంటర్లలో సౌకర్యాలను డీఈవో రామారావు బుధవారం మండలకేంద్రంలోని నాగార్జున విద్యాలయంలో పరిశీలించారు. జిల్లాలో 50 ఎస్ఎస్సీ కేంద్రాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. కేంద్రాల్లో వసతులు కల్పించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఏసీజీఈ శ్రీరాములు, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు ఉన్నారు.

నిర్మాణ కార్మికులకు అడ్డా ఏర్పాటు చేయాలి

డోర్నకల్/గార్ల, డిసెంబర్ 20: భవన నిర్మాణ కార్మికులకు అడ్డా స్థలాన్ని ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తడబోయిన శ్రీశైలం అన్నారు. బుధవారం డోర్నకల్, గార్ల మండలకేంద్రాల్లో ఆందోళన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలకేంద్రాలకు పలు గ్రామాల నుంచి పనుల కోసం వచ్చిన కార్మికులకు అడ్డా స్థలం లేక ఇబ్బందులు పడుతున్నరని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మండలకేంద్రాల్లో అడ్డా స్థలాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆ సంఘం డోర్నకల్ మండల అధ్యక్షుడు బడేటి సైదులు, సిరిపురం శ్రీశైలం, యాకన్న, రాము, మల్లేశం, వేణు, వెంకటేశ్వర్లు, పున్నయ్య, సురేశ్, గార్లలో జిల్లా నాయకులు గారె కోటేశ్వరావు, శ్రీశైలం, ప్రసాద్, యాకన్న, సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, మౌలానా, రవీందర్, వెంకన్న, జడ శ్రీను పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు దరఖాస్తు చేసుకోండి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20: యువతలో కళానైపుణ్యంతోపాటు సాహిత్య ప్రతిభా పాటవాలు, సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించేందుకు జిల్లా స్థాయి యువజన పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ శశాంక తెలిపారు. ఈ పోటీలు ఈ నెల 23న ఉదయం 9గంటలకు ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రెండు పాస్ ఫొటోలు, వయస్సు ధ్రువీకరణ పత్రం, ఎస్ఎస్సీ మెమో, ఆధార్ కార్డ్ జిరాక్స్‌లతో దరఖాస్తు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 9290610949 నంబరును సంప్రదించాలని సూచించారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తొర్రూరు, డిసెంబర్ 20 : తొర్రూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జయశ్రీ బుధవారం తెలిపారు. అర్హులైన విద్యార్థులు జనవరి 6వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఓసీ, బీసీ విద్యార్థినులు సెప్టెంబర్ 1, 2013 నుంచి 31 ఆగస్టు 2015 మధ్య కాలంలో, ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులు 1 సెప్టెంబర్ 2011 నుంచి 31 ఆగస్టు 2015లో జన్మించి ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో ఆడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి రానున్న ఫిబ్రవరి 11వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నడుపుతున్న సీవోఈ ప్రతిభ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. మార్చి 2024లో పదో తరగతి బోర్డు పరీక్షలకు హాజరవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ బాల బాలికల నుంచి ఆన్‌లైన్ ద్వారా టీఎస్ డబ్ల్యూఆర్‌జేసీ-2024కు దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో రూ.200 చెల్లించి tswreis.ac.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు వివరాలను నమోదు చేయాలని ఆమె తెలిపారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

కేసముద్రం, డిసెంబర్ 20: విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని ఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్ స్టాలిన్ కోరారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును హైదరాబాద్‌లో వినతిపత్రం అందించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

పెద్దవంగర, డిసెంబర్ 20 : చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ప్రధానోపాధ్యాయుడు కోట జనార్దన్ సూచించారు. బుధవారం మండలంలోని గ్రామాల్లో బడిబయట పిల్లలపై చేపడుతున్న సర్వేలో భాగంగా సీఆర్పీలు నిరంజన్, వీ సంతోష్ సర్వే చేశారు. బడి బయట ఉన్న పోచారం తండాకు చెందిన ఏ గణేశ్‌ను గుర్తించినట్లు తెలిపారు. పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీ జ్యోతి పాల్గొన్నారు.

ఓటరు నమోదు, సవరణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

పెద్దవంగర, డిసెంబర్ 20 : ఓటరు నమోదు సవరణలపై బీఎల్‌వోలు ప్రత్యేక దృష్టిపెట్టాలని ట్రైనర్ అనిల్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బీఎల్‌వోలకు నిర్వహించిన ఓటరు నమోదు, సవరణలపై శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామాల్లోని నూతన ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులపై ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లష్కర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ రద్దుకు మోదీ కుట్ర

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20 : ఉపాధి హామీ పథకం రద్దుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముందంపల్లి వీరన్న అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సైతం ఎన్నో కారణాలు చూపి ఉపాధి పని నుంచి తీసి వేశారని, మళ్లీ కొత్త విధానాలు అని చెప్పి ఉపాధి పనికి గండి కొట్టేలా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సత్యం, కట్టయ్య, యాకయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు సరుకులను అందజేస్తున్న ఎస్సై రమేశ్ బాబు

వృద్ధులకు నిత్యావసర సరుకుల పంపిణీ

దంతాలపల్లి/మరిపెడ, డిసెంబర్ 20: బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు బుధవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. దంతాలపల్లి మండల కేంద్రంలో ఎస్సై రమేశ్‌బాబు చేతులమీదుగా, మరిపెడ మున్సిపల్ కేంద్రంలో బాలవికాస ప్రోగ్రామ్ మేనేజర్ లతాప్రతాప్‌రెడ్డి అందించారు. వారు మాట్లాడుతూ అనాథ వృద్ధులకు బియ్యం, నిత్యావసర సరుకులు, దుస్తులను అందజేసి ఆదుకోవడం అభినందనీయమన్నారు. జన వికాస ప్రోగ్రాం అధ్యక్షుడు మర్రిరెడ్డి, కోఆర్డినేటర్లు కందునూరి సుకన్య, మార్గం శోభ, స్వర్ణలత, స్వరూప, యాకలక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్ కాంతారావు, మరిపెడ జడ్పీటీసీ శారదా రవీంద్రనాయక్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

క్రషర్ క్వారీలో భారీ పేలుళ్లు

భయాందోళనలో గాజులగట్టు గ్రామస్తులు

గూడూరు, డిసెంబర్ 20: మండలంలోని పొనుగోడు శివారులో ఉన్న ఓ క్రషర్ క్వారీలో పేలుళ్లతో సమీప గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. బుధవారం సాయంత్రం క్వారీలో రాళ్లను పేల్చేందుకు ఉపయోగించిన బాంబులు భారీగా పేలడంతో సమీపంలో ఉన్న గాజులగట్టు గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పేలుళ్లతో తమ ఇండ్లు, గోడలు ధ్వంసమవుతున్నాయని వాపోయారు. బుధవారం సాయంత్రం భారీ పేలుళ్లతో తాము ఇండ్ల నుంచి ఒక్కసారిగా బయటకు వచ్చామని పేర్కొన్నారు. వ్యవసాయ భూముల్లో, చెరువులో పెద్ద రాళ్లు పడుతున్నాయని, డస్ట్ కూడా పడి పంటలు పాడవుతున్నాయని, క్వారీ పేలుళ్లతో తమ ప్రాణాలకు హాని ఉందని తెలిపారు. సమీపంలోని బీటీ రోడ్డుపై రాళ్లు పడి ప్రయాణీకులకు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గ్రామస్తులు బుధవారం సాయంత్రం క్వారీ వద్దకు చేరుకొని ఆందోళనకు సిద్ధమవుతుండగా పోలీసులు విరమించుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Computer Operators, GNM Nurses, OT-Technicians & Compounders. Cont: Guardian Hospital, Opp: L.B. College, Warangal. Time: 12pm to 2 pm. NTW-0325

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సుల